



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 8 మే 2025 పేజీలు 10


### గౌలిపుర స్లాటర్ హౌస్ త్వరలో

# పునఃప్రారంభిస్తాం

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):సంతోష్ నగర్ సర్కిల్ గౌలిపుర మేకల మండి (స్లాటర్ హౌస్) త్వరలో వున: ప్రారంభించడం జరుగుతుందని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ అన్నారు.బుధవారం ఉదయం గౌలిపుర స్లాటర్ హౌస్ భవనం ఆయన పరిశీలించారు. గౌలిపుర మేకల మండి గతంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బాగా నడిచిందని, కాలనీకి చెందిన ఒక వ్యక్తి కోర్టుకు వెళ్లడం తో నిలిచిపోయిందని అప్పటి నుండి స్లాటర్ హౌస్ పనిచేయకపోవడంతో ఆధారపడిన కుటుంబాలు ఇబ్బందులు పడ్డారని, కోర్టు తీర్పు ఇచ్చి చాలా రోజులు అవుతున్నందున యంత్రాలు, మరమ్మత్తులు ఇంకా కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కమ్యూనిటీ పెద్దలు ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు. బిల్డింగ్, యంత్రాల మరమ్మత్తులు, నీరు ఇతర వసతులు ఏర్పాటు చేసి త్వరలోనే వునః ప్రారంభించడం జరుగుతుందని కమ్యూనిటీ పెద్దలకు కమిషనర్ వివరించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్ కు ప్రతిపాదనలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు కమిషనర్ వెంట హెల్త్ అడిషనల్ కమీషనర్ పంకజ, జోనల్ కమీషనర్ వెంకన్న, జోనల్ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీలక్ష్మి, సంతోష్ నగర్ డిప్యూటీ కమీషనర్ మంగతాయారు, గౌలిపుర కార్పొరేటర్ భాగ్య లక్ష్మి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

### పాకిస్థానీయులను గుర్తించి

# పంపించేయాల్సిందే

- ప్రభుత్వంపై ఓవైసీ ఒత్తిడి పెంచాల్సిందే
- అప్పటి వరకు మా పోరు ఆగదు
- పాకిస్థాన్ దిష్టిబొమ్మను దహనం చేసిన బీజేపీ నేతలు



చార్మినార్, మేజర్ న్యూస్: పహల్గామ్లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా పాతబస్తీలోని పురానా పూల్ ఎక్స్ రోడ్లో పాకిస్తాన్ దిష్టిబొమ్మను బీజేపీ నేతలు దహనం చేశారు.. బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమా మహేందర్ మాట్లాడుతూ పాకిస్తాన్ జాతీయులందరినీ గుర్తించి వారందరినీ పాకి స్తాన్కు తిరిగి పంపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలకు కాంగ్రెస్ సర్కార్ పూనుకోవాలని కోరుతూ తాము నిరసన, దిష్టిబొమ్మ దహనం చేపట్టామని ఆయ న వెల్లడించారు. తెలంగాణలోని పాకిస్తానీయులను గుర్తించి వారందరనీ వారి దేశానికి పంపించేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఒత్తిడి పెంచాలన్నారు. అసదుద్దీన్ ఓవైసీ ఈ రకమైన ఒత్తిడిని తెలంగాణ సర్కార్ పై పెంచే వరకు తమ పోరాటం ఆగదని ఉమా మహేందర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో టి.ఉమా మహేందర్ తోపాటు కె.సురందర్, దీపక్ కోలా, నటరాజ్ నమ్ద్రారి, శివ యాదవ్, టి.కునాల్ రావు, రాము, నరేందర్ కె, రంజిత్ సింగ్, ప్రకాష్ గౌడ్, బల్వీర్ సింగ్, డి.శశికుమార్, జె.నరేష్, జె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల హత్య కేసును చేధించిన మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు

- నేరస్థుడిని 48 గంటల్లో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 21 కేసుల్లో నిందితుడుగా ఉన్న నేరస్థుడు

కొంపల్లి, మేజర్న్యూస్ : ఈ నెల 4వ తేదీన సూర్యనగర్ కాలనీలో జరిగిన వృాఎద్ధ దంపతుల హత్య కేసును ఎస్ఓటి, సీసీఎస్ మేడ్చల్ పోలీసు లు ఛేదించి 48 గంటల్లోనే నేరస్తుడిని పట్టుకు న్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరా లను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి బుధవారం పేట్బషీ రాబాద్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ నేరస్తుడు చింతకింది అనిల్(37) బాల్యం నుండే అనేక దొంగతనాలకు అలవాటు పడిపోయాడని, గతంలో సుమారు 21 కేసులలో జైలుకి వెళ్లి వచ్చాడని, నేరస్తుడు గతంలో ఓ మహిళను, ఓ యువతిని అత్యాచారం, హత్య చేసిన కేసులో చంచల్గూడ జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. నేరస్తుడు అనిల్ రాత్రి వేళల్లో అల్వాల్ ప్రాంతంలో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతు ఒడేవా డని, ఈ క్రమంలో ఈ నెల 3న రాత్ర ఓ ఇంట్లో చోరీకి వెళ్లగా అక్కడ నిద్రిస్తున్న వృాఎద్ధ దంపతులైన కనకయ్య(70), రాజమ్మ(65) లను సెంట్రింగ్ కర్రతో ఇరువురిని తలపై బలంగా మోది హత్య చేసి వృాఎద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, ఇంట్లోని నగదును దొంగిలించి పారిపోయినట్లు డీసీపీ తెలిపారు.

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
గురువారం
8 మే 2025

## భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌ను కించపరిచిన

# ప్రొఫెసర్ సుజాతపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### రవి ప్రసాద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం సాహసోపేతంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల దేశమంతటా గర్వంతో స్పందిస్తున్న తరుణంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బాధ్యతలు నిర్వహిస్తున్న రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరపెల్లి సుజాత అభ్యంతరకరంగా, హేళన చేస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఉగ్రవాదుల దాడిలో అమాయక 26 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనకు బదులుగా, ఉగ్రవాదులపై.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల ప్రొఫెసర్ సుజాత శవాలు, శకలాలు, రక్తసింధూరం అంటూ అపహాస్యం చేయడం, దేశ భద్రతను తక్కువ చేయడమే కాకుండా, దేశభక్తి, రాజ్యాంగ నిబద్ధతను అవమానపరిచే చర్య అని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వ్యక్తి ప్రభుత్వ పదవుల్లో కొనసాగడం రాష్ట్ర ప్రజలకు, యువతకు, విద్యార్థులకు తప్పుదారి చూపే అంశం అని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి డిమాండ్:** సుజాతపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. ప్రొఫెసర్ పదవి నుంచి ఆమెను సస్పెండ్ చేయాలి. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వం నుంచి తక్షణమే తొలగించాలని రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజంగా దేశాన్ని ప్రేమించే నాయకుడై ఉంటే, దేశ భద్రతను కించపరిచే వ్యక్తి ప్రోత్సహించకూడదు. అధికార పదవుల్లో ఇలాంటి అర్బన్ నక్సల్ భావజాలాన్ని కలిగినవారిని తక్షణమే తొలగించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికైనా భద్రతా బలగాలు మాత్రమే కాదు, వారికి అండగా నిలిచే ప్రజల మనోభావాలను గౌరవించాలి. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెడుతారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు.

# వనస్థలిపురం గణేష్ టెంపుల్ పాలకవర్గంలో మార్పులు చేయాలి

- బైలాస్ ప్రకారం నిర్ణయాలు ఉండాలి
- కార్పోరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ గణేష్ టెంపుల్ పాలక మండలి విషయంలో అనాడు నిర్ణయించిన బైలాస్ ప్రకారం మార్పులు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వనస్థలిపురం ఫేస్ -1,2 కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు కాలనీల వాసులు బుధవారం పెద్ద ఎత్తున కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. గతంలో రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో కమిటి రద్దు అయిన సమయంలో కె. లక్ష్మయ్య, సోమసుందరం, జగదీష్‌కుమార్ ల అధ్యక్షతన కాలనీ వాసుల సమక్షంలో జరిగిన తీర్మాణానికి కట్టుబడి ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి పాలకవర్గం మార్పు జరగాలని, కానీ ఇంత వరకు అలాంటి మార్పులు ఏమీ లేవని, అదే విధంగా పాలకవర్గంలో కాలనీ వాసులు అనగా వనస్థలిపురం ఫేస్-1,2లకు చెందిన వారు మాత్రమే కమిటీ సభ్యులుగా ఉండాలని, తీర్మాణం చేయడం జరిగిందని కాలనీ వాసులు కార్పోరేటర్‌కు వివరించారు. కమిటి ఆధ్వర్యంలో జరిగే లావా దేవీలు, ప్రతి కార్యక్రమం అసోసియేషన్‌కు జవాబుదారీ అని, అకౌంటబుల్ అని, కాలనీ వాసుల సమక్షంలో తీర్మాణం చేశారు కానీ ఇంత వరకు ఎలాంటి మార్పులు చేర్పులు జరగలేదని తెలిపారు. ఈ విషయంలో స్థానిక కార్పోరేటర్‌గా గణేష్ టెంపుల్ యొక్క బైలాస్ బుక్, మినిట్స్ బుక్, అకౌంట్స్ బుక్స్, అన్ని తెప్పించి టెంపుల్‌లో జరిగే అక్రమాలను వెలికి తీసి భక్తులు, కాలనీ వాసులకు న్యాయం చేయాలని వారు కార్పోరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పోరేటర్ రాగుల ఈ విషయంపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు.

# వృద్ధ దంపతుల హత్య కేసును చేధించిన మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు

**మొదటి పేజి తరువాయి :**

దీంతో పోలీసులు సుమారు 100 సీసీ కెమెరాల సహాయంతో పరీక్షించి నిందితుడిని పాత నేరస్తుడిగా గుర్తించడం జరిగిందని, టెక్నికల్ డాటా ఆధారంగా ఈ నెల 6వ తేదీన అల్వాల్ కృష్ణనగర్ కాలనీలో నేరస్తుడు అనిల్ను, రెండు సెల్‌ఫోన్లు, బంగారం, వెండి ఆభరణాలను, నగదుతో పట్టుకోవడం జరిగిందని డీసీపీ వివరించారు. ఎస్.ఓ.టి మేడ్చల్, పోలీసులు, ఆల్వాల్ సీసీఎస్ మేడ్చల్ పోలీస్ బృందాలను అభినందిస్తూ వారికీ రివార్డులు ప్రకటించారు. ఇలాంటి నేరస్థులు సమాజానికి ఎంతో ప్రమాదకరమని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే ప్రజలు స్థానిక పీఎస్లో గానీ, 100కు డయల్ చేసి గానీ సమాచారం అందించాలని డీసీపీ కోటిరెడ్డి తెలిపారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

## పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో గల శ్రీ సీతారామంజనేయ దేవాలయం లో ఆర్య వైశ్య మహాసభ, ఐవీఎఫ్ , ఐక్య వేదిక, ఆర్య వైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో కళశ యాత్ర,కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్ గుప్త, పసుమర్తి శ్రీనివాస్ గుప్త. దారా లక్ష్మణ్ గుప్త. కే ఎస్ సంపత్ కుమార్ గుప్త .జయకృష్ణ గుప్త . నటరాజ్ గుప్తా, బడంపేట్ వెంకటేష్ గుప్త, వనమా శ్రీనివాస్ గుప్త, పబ్బ శ్రీనివాస్ గుప్త, ఐత భాస్కర్ గుప్త,చిన్నం సత్యనారాయణ గుప్త, కోటేశ్వర రావు, పృథ్వీ గుప్త,కే వి గుప్త,జయకిశోర్ గుప్త,నటరాజు గుప్త,లక్ష్మి అన్నపూర్ణ . గాయత్రీ. లలిత సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ట్యాంకర్ ఢీకొని..సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



మాదాపూర్,మేజర్ న్యూస్ : బైక్ అదుపు తప్పడంతో వాటర్ ట్యాంకర్ కింద పడి ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మల్లంపేటకు చెందిన దీపక్(28) హైటెక్ సిటీలో ఎగ్జా పయోనీర్ టెక్ సొల్యూషన్స్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా దీపక్..మాదాపూర్ పర్వత్ నగర్ నుంచి హైటెక్ సిటీవైపు బైక్ వెళ్తుండగా అయ్యప్ప సొసైటీ సమీపంలో వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. 100ఫీట్ రోడ్డు దగ్గర టర్నింగ్ తీసుకుంటుండగా వాటర్ ట్యాంకర్ దీపక్ బైక్ ను వేగంగా ఢీకొట్టింది. దీంతో దీపక్ కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాదాపూర్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానమే ఆపరేషన్ "సింధూర్" -వల్లారపు శ్రీనివాస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నేటి తెల్లవారుజామున పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానంగా జరిగిన ఆపరేషన్ సింధూర్ మన భారతదేశ శక్తి సామర్థ్యాలను, మన త్రివిధ దళాల పరాక్రమాన్ని ప్రపంచానికి చాటాయన్నారు. తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు భారత సైన్యానికి మద్దతుగా దేశం మొత్తం అండగా నిలుస్తుందని వల్లార పు శ్రీనివాస్ పేర్కొన్నారు. పహల్గామ్ లో అమానవీయంగా ఉగ్రవాదులు కాల్చిచంపిన ఘాతుకాన్ని భారతీయులెవరూ సహించరని, ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో చేపట్టిన గొప ఆపరేషన్ గా వల్లారపు శ్రీనివాస్ అభివర్ణించారు. పాకిస్తాన్‌లో దాక్కున్న చివరి ఉగ్రవాదిని అంతమొందించేదాకా ఈ దాడిని భారతదేశం ఆపకూడదని కోరారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన మహోత్సవ వేడుకలు

### స్వామి వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీశ్రీశ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై ఉన్న స్వామి వారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలలో అఖిల భారత విశ్వకర మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పాల్గొని పూల మాలలు వేసి స్వామి వారికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సలహాదారులు సురేష్‌చారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, పులిగిల్ల రంగాచారి, విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు రవీంద్రచారి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలు



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని దూద్ బౌలి ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు గోరటి పద్మజ ఆధ్వర్యంలో వాసవి భవనం నందు అమ్మవారికి అభిషేకము, కుంకుమార్చన అష్టోత్తర అష్టోత్తర అర్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు బస్తీ వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. మండలి ప్రధాన కార్యదర్శి రాధిక, కోశాధికారి బస్సు పావని, అరుణ, స్వప్న, చండికాంబ రాణితోపాటు 100 మంది మహిళా సభ్యులు కుంకుమార్చన నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. సంఘం సభ్యులు అధ్యక్షులు డి. ఆనంద్ గుప్తా ప్రధాన కార్యదర్శి బి సంతోష్ కోశాధికారి జావాజీ సీతారాం, వీరేష్, రమేష్, వంశీకృష్ణ, సుధాకర్, ట్రస్టు కోశాధికారి కూన లక్ష్మణ్, ప్రభాకర్, బిజెపి నాయకులు కట్ట వెంకటచలం, ముఖ్య అతిథులుగా ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో చక్రీపురం చర్లపల్లిజైలు రోడ్డు

### అధికారుల పర్యవేక్షణ లోపంతో సమస్యలు



కాప్రా, మేజర్ న్యూస్: చక్రీపురం చర్లపల్లి జైలు రోడ్డు లో అంధకారంలో మగ్గిపోతుంది. ఇక్కడ వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్ర వేళల్లో మహిళలు, పాదచారులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు.సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇక్కడ వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గత కొంత కాలంగాఈ ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు.నిర్వహణ గాడి తప్పింది.ఇక్కడ వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేదని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నా అధికారులలో స్పందన కరువైంది.ప్రధాన మార్గాల్లో సైతం వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందంటే ఇంకా సమీప బస్తీలు కాలనీలో నిర్వహణ ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చు. వీధి దీపాల నిర్వహణకు లక్షలు ఖర్చు పెడుతున్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు.కానీ,మెయిన్ రోడ్డులోనే ఆశించిన స్థాయిలో ఇవి వెలగడం లేదు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వర్షాకాలంలోపే డీసెల్టింగ్ పనులు పూర్తి చేయాలి

### కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: నాలా డీసెల్టింగ్ పనులు వర్షాకాలం లోపే పూర్తి చేయాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు.బుధవారం డివిజన్ పరిధిలో చేపడుతున్న డీసెల్టింగ్ పనులను ఆమె, ఏఈతో స్వరూపా తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కాలనీలు, వీధులు వరద నీటి ముంపుకు గురికాకుండా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నాలా డీసీల్టింగ్ పనులు చేపడుతున్నారన్నారు.జమ్మిగడ్డ నుంచి నాగారం వరకు టు బిహెచ్కె చర్లపల్లి నుండి రాంపల్లి వరకు పూర్తిగా నాలాల డీసెల్టింగ్ చేపడతామని తెలిపారు.

## 'పరిమళించు పున్నమిలో ప్రణయవీణ పలికింది'

### మధురంగా సినీగీత విభావరి..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీనటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో 'పరిమళించు పున్నమిలో ప్రణయవీణ పలికింది..' శీర్షికన సినీసంగీత విభావరి జరిగింది.సివిల్ సప్లయి కార్పొరేషన్ రిటైర్డ్ డీఎం గాయకుడు కొప్పరపు వెంకటరావు – శ్రీనటరాజ గాన కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈ విభావరిని నిర్వహించారు.డా.మల్లెపూల వెంకటరమణ సమాజసేవకుడు, ఆర్. రాజారంగా రావు,ఆర్.విజయభారతి డా.వల్లూరి రామకృష్ణారావు, లక్ష్మీగోపాల్ అతిథులుగా హాజరయ్యారు.ఈ 73వ సినీసంగీత విభావరిలో పాల్గొన్న గాయనీ గాయకులు– శారద,అనురాధ, రమణి,సుజాత, ఆర్.రామ్మూర్తి,ఏ.ప్రభాకర్‌శాస్త్రి,జి.రామకృష్ణ, మారుతీ తో పాటు కొప్పరపు వెంకటరావు పాటలను ఆలపించారు.

## తూనికలు కొలతల శాఖలో ఆన్‌లైన్ సేవలను వెంటనే పునరుద్ధరించాలి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తూనికల కొలతలు శాఖలో మీసేవ ద్వారా కొనసాగుతున్న ఆన్లైన్ సేవలను వెంటనే పునరుద్ధరించాలని
తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరర్స్ డీలర్స్ అండ్ రిపేరర్స్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ(తాందార్) అధ్యక్ష ,ఉపాధ్యక్షులు రబ్బానీ, గిరిధర్ లు డిమాండ్ చేశారు.
ఈ మేరకు గాంధీనగర్ లోని తూనికలు కొలతల రాష్ట్ర కార్యాలయం ముందు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... గత నాలుగు సంవత్సరాలుగా ఈజీ వే బిజినెస్ కొరకు రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టినటువంటి ఆన్లైన్ బిజినెస్ మొత్తం మీసేవ ద్వారా చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.గత 8 నెలల నుంచి మీ సేవలో కొత్త లైసెన్స్, లైసెన్స్ రెన్యువల్ ఇతర కార్యక్రమాలు నిలిచిపోయాయని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. అదేవిధంగా వ్యాపార స్థలము మార్చుటకు గాని ,తయారు చేయు వస్తువులు అదనముగా చేర్చుటకు,. ఉద్యోగస్తులను మార్చుటకు కానీ ఆన్లైన్ ద్వారా సమస్యలను విన్నవించుకొనుటకు సదుపాయములు లేకపోవడం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాము టెండర్లలో పాల్గొన్న లేకపోవడం మన రాష్ట్రానికి కూడా నష్టం జరుగుతుందని వివరించారు.
పౌరసరఫరాల శాఖ కమిషనర్, తూనికలు కొలతలు శాఖ కంట్రోలర్ డీఎస్ చౌహాన్ దృాఎష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు.
అయినా ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. కాగా సమస్య పరిష్కారం కోసం శాఖ మీ సేవ వారితో సమావేశం ఏర్పాటు చేసినా మీసేవ సంబంధించిన అధికారులు ఎవరు రాలేదని తెలిపారు.
కావున త్వరగా మీసేవ ద్వారా ఉన్నటువంటి ఇబ్బందులన్నీ సరి చేయవలెనని మనవి చేశారు. లేనిపక్షంలో ప్రధాన కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు.
అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏవి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి అజిత్ గుప్తా,భాస్కర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : సిపిఎం

కాప్రా, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం అన్నారు.బుధవారం సిపిఎం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏఎస్ రావు నగర్, మహేష్ నగర్, కుషాయిగూడ జమ్మిగడ్డ ప్రాంతాలలోని ప్రభుత్వ ఆసుపత్రులను, బస్తీ దవాఖానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ..కుషాయిగూడ జమ్మిగడ్డలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజుకు 150 మంది పేషెంట్లు వచ్చి చికిత్స పొందుతున్నారని, కూర్చొవడానికి సరైన షెడ్డు లేదని, వెంటనే షెడ్డు నిర్మాణం చేయాలన్నారు.అలాగే సరైన సిబ్బంది సరైన సిబ్బంది కొరత తో ఇబ్బంది



పడుతున్నారని ,విశాలమైన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఆయా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## 33యేళ్ళుగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరోధనోత్సవాలుః తోటరామస్వామి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃవిశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన తోటరామస్వామి,రాజమణి,సుశీల ఆధ్వర్యంలో గత 33 యేళ్ళుగా ట్యాంక్‌బండ్‌పై శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నారు. రామకృష్ణ–రజిత, శివక్రిష్ణ–భవాని, పారిజాత,విజయలక్ష్మి,భాగ్యలక్ష్మి,రాజ్యలక్ష్మి,వీరలక్ష్మిలు కుటుంబసభ్యులతో కలసి తోటరామస్వామి దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహాప్రసాద వితరణ నిర్వహించారు.కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి సమాజాభ్యుదయానికి విశేషకృషిచేసిన సంస్కర్తత,ఆధ్యాత్మిక వేత్త అని వారు పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సక్సెస్‌తో... బీజేపీ నేతల సంబరాలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత్ సైన్యం పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాల పై మిస్సైల్ తో మెరువుదాడి చేయడంతో బుధవారం మల్కాజిగిరి చౌరస్తాలో కార్పొ రేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు స్వీట్ పంచుకుని సంబరాలు చేసుకున్నారు. త్రివర్ణ పతాకాలు చేతబూని 'భారత్ మాతాకీ జై..' అంటూ బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడు తూ... మోడీకి చెప్పు అని ఉగ్రవాదులు అన్నారని, బదులుగా ఉగ్రమూకల చర్యలకు ప్రధాని మోడీజీ సరైన సమాధానాన్ని ఇచ్చార న్నారు. పాకిస్థాన్ పౌరులకు, వారి ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా, కేవలం ఉగ్రశిబిరాలపైనే దాడి జరిపి, పలువురిని అంతం చేసి విజయవంతంగా భారత ఆర్మీ తిరిగి రావడం భారతీయులు అందరికీ ఎనలేని సంతోషం నింపిందన్నారు. ఈ రోజు భారత్ మరో మారు తన సత్తాను ప్రపంచానికి చాటిందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీని యర్ నాయకులుబక్క నాగరాజ్, సునీల్ యాదవ్, హరి, వేణు గోపాల్ యాదవ్,సాయి, రమేష్ శంకర్, ప్రేమ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR
O.S. No. 274of 2025
Between:
Smt. Podicheti Shakuntala Devi and others ...Plaintiffs
AND
All concerned ..Defendants
To,
All Concerned
Please take notice that, the Plaintiffshave filed the above SUIT for declaration to declare them as legal heirs of late Podicheti Venkata Narasimha Charyulu @ P.V. Narasimha Charyulu S/o. Jagannatha Charyuluwho died on 15-09-2016in respect of suit schedule property and the same has been posted on 02-06-2025. If any person(s) having any objection or claims, they may appear on 02-06-2025at 10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.
SCHEDULE PROPERTY
All that the open land bearing plot No. 291, admeasuring 200 Sq.Yds or equivalent to 167.23 Sq.Mtrs, in Survey No. 53 and 55, situated at Abdullapur Village, Hayathnagar Mdl, Ranga Reddy District, and bounded by :North : Plot No. 292 South: Plot No. 290 East: Plot No. 300 West:30' wide road
\\ By order of the court \\
M/s. K. Surender Reddy, Advocates
Plot No. 31, Sushma Sai Nagar,
Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

**LOST OF DOCUMENTS**

**I,P.GEETHA, W/o P.MAHENDER REDDY** Aged 45 Years, Occ: Housewife, R/o. 4-56, Bowrampet Village, Dundigal - Gadimaisamma Mandal, Medchal-Malkajgiri District.TG. While I, was travelling on 05-05-2025, from Bachupally to Lingampally., I, lost my Original Gift Settlement Deed **Vide Doct No.929/2014, Dt.10-02-2014,** and **Doct No.930/2014 Dt.10-02-2014** If anybody found please returnt to the above address or Contact no.**9908536889**

**IN THE COURT OF THE HON'BLE III ADDL. CIVIL JUDGE, AT : MALKAJGIRI**
**O.S. No. 331 of 2025**
**Between:**
**JANE PINGFU**
**MARK EDMUND**
**PEARL EDMUND** ...Plaintiffs
**AND**
**1. THE TAHALSIDAR**
KAPRA MANDAL, M.M. DIST
**2. ALL CONCERNED**
...Defendants
To,
**ALL CONCERNED**
**PUBLIC NOTICE**
The Defendants and the General Public please take notice that the above named Plaintiffs filed OS.No. 331 of 2025 for Declaration of Legal Heirs of deceased Late. Edmund George, S/o. Late E.S.George against you before the above said Hon'ble court. The said case is posted to **09-06-2025** you shall appear before the above court at 10.30 AM on **09-06-2025** either in person or through an Advocate. Otherwise the matter will be heard and decided as per the Law.
**( By the order of the Court )**
**T.V.RAMANA,**
**K.RACHANA,**
**A.SRINIVASA RAO,**
**PRASANNA,** Advocates
12-1-508/24
Laxminagar Colony,
Lalapet, Secunderabad -17.

# యువతకు భవిత ఆర్టిఫిషీయల్ ఇంటిలిజెన్స్

## ఈఎస్సిఐ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఆధునిక ప్రపంచంలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ప్రాధాన్యత బాగా పెరిగిందని, స్కూల్ నుండి కాలేజీకి వెళ్ళే ప్రతి యువత ఈ ఆధునిక టెక్నాలజపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం తప్పనిసరిగా వుందని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వర్ రావు అన్నారు. బుధవారం కాలేజ్ కన్వెన్షన్ సెంటర్ సెమినార్ హాల్లో జరిగిన విద్యార్థుల సమావేశాన్ని ప్రారంభిస్తూ రోజురోజుకు మారిపోతున్న ఆధునిక టెక్నాలజీని యువత అందివుచ్చుకున్న రోజు భారత్ ప్రపంచ పటంలో ము దు నుంటుందని రామేశ్వర్ రావు అన్నారు. హెల్త్ కేర్, రవాణా, మ్యానుఫాక్చరింగ్, రిటైల్స్, గేమింగ్, ఈ కామర్స్, సైబర్ సెక్యూరిటీ, ఫైనాన్స్ రంగాల్లో ఆర్టిఫిసీయల్ ఇంటిల్లిజిన్స్ బాగా పనిచేస్తుందన్నారు రామేశ్వర్ రావు.నిరుద్యోగ యువత కోసం ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 కార్యక్రమాన్ని రామేశ్వర్ రావు ప్రారంభించారు. ఎస్కీ తో ఒప్పందం చేసుకున్న నగరంలోని ఇంజనీరింగ్ కాలేజీలలో ఇప్పటికే ఏ ఐ అండ్ ఎమ్.ఎల్.మీద శిక్షణ పూర్తి చేశామని, ఇంకా మరికొన్ని కాలేజీలు మిగిలివున్నాయని, త్వరలో ఈ కాలేజీలలో కూడా శిక్షణ పూర్తి చేస్తామన్నారు.బుధవారం మహాత్మా గాంధీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్.జి. ఐ టి ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ... యువతకు అవసరమైన కోర్సులను ఇస్కి అందిస్తున్నందుకు కృఎతజ్ఞతలు చెప్పారు.ఈ సమావేశంలో టి.వి రజనీ కాంత్, రాజేష్ పర్వత్, ఎమ్.కే.గాంధీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ సెల్ హెడ్ సాయి కిషోర్, సంబంధిత సిబ్బంది పర్యవేక్షణలో జరిగింది

# మాజీ మంత్రి హరీశ్రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బుధవారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అనంతరం మాజీ మంత్రి హరీశ్రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు.ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. శేరిలింగంపల్లిలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకు వెళ్లనున్నట్లు గా తెలిపారు. పార్టీ గెలువు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలువు ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంగా పని చేస్తామని వెల్లడించారు.


# కనీస సదుపాయాలు కల్పనే ధ్యేయం : కార్పొరేటర్ సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించటమే తన ధ్యేయమని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని న్యూవెంకటేశ్వరనగర్ లో రూ 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృాఎద్ధి పనులకు ఆమె భూమి వూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలను సమానంగా అభివృాఎద్ధి చేస్తు న్నట్లు తెలిపారు. గతంలో జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో తాను ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చుతున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, డివిజన్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మహా జ్ఞాని వీర్రబహ్మేంద్రస్వామికి రామన్ గౌడ్ నివాళులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాలజ్ఞాన ప్రబోధకులు, మహా జ్ఞాని పోతులూరి వీర్రబహ్మేంద్రస్వామి విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామన్ గౌడ్ ట్యాంక్ బండపై నివాళులు అర్పించారు. వీర్రబహ్మేంద్రస్వామి వర్ధంతిని వురస్కరించుకొని ట్యాంకుబండపై ఆయన విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వివిధ రాజకీయ ప్రముఖులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విశ్వకర్మలకు కులదైవంగా నిలిచి లోకానికి కాలజ్ఞానాన్ని ప్రబోధం చేశాడని అన్నారు. వైయస్సార్ కడప జిల్లాలో వుట్టిన వీర్రబహ్మేంద్రస్వామి తన జ్ఞానంతో భవిష్యత్తు లో జరగబోయే మార్పులను సంఘటనలను ప్రస్తుత తరాలకు అందించా డన్నారు. ఆయన చూపించిన మార్గంలో నడుస్తూ లోక కళ్యాణానికి అందరం బాధ్యులుగా ఉండాలని పేర్కొన్నారు.



# ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాలి

## భారత సైన్యానికి వందనం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్పై ఆయన స్పందించారు. అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్కు వందనమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఉగ్రవాద సంస్థలను కూకటి వేళ్లతో సహా పెకలించి వేసేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాక్లోని తీవ్రవాద శిబిరాలపై భారత్ దాడికి రాష్ట్రం, దేశమంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరముందన్నారు. పార్టీలకు అతీతంగా దేశమంతా సైన్యం వెంట నడుస్తుందన్నారు. భారతీయులందరూ ఏకమై ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆపరేషన్ సిందూర్తో ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన కోరారు.

# సీహెచ్.మంగమ్మకు గణితంలో పీహెచ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్. మంగమ్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు. నిలువు పోరస్ ప్లేట్ అంతటా మాగ్నెటోహైడ్రో డైనమిక్ ద్రవ ప్రవాహం యొక్క వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రభావం అనే అంశంపై ఆమె అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధన కు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సిద్దులు మల్ల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ మంగమ్మ అయస్కాంత ప్రభావంలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహాల సంక్లిష్ట ప్రవర్తనను అన్వేషించినట్టు తెలిపారు. ఆమె అధ్యయనం అస్థిర,స్థిరమైన మాగ్రెటోహైడ్రోడైన మిక్ (ఎంహెచ్డీ) ప్రవాహాలపై దృఎష్టి పెట్టి, స్నిగ్ధత విక్షేపణ, రసాయన ప్రతిచర్యలు, సోరెట్, డుఫోర్ ప్రభావాలు,రేడియేషన్, వేరియబుల్ ద్రవ లక్షణాలు, స్తరీకరణ వంటి పారామితులను కలుపుకున్నట్టు పేర్కొన్నారు.సారూప్ పరివర్తనలు, పరిమిత మూలక పద్ధతి, రంజ్–కుట్టా షూటింగ్ పద్ధతి వంటి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి, ఈ పరిశోధన వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్ లపై వివిధ భౌతిక పారామితుల ప్రభావంపై విలువైన అంతర్దృఎష్టులను అందించినట్టు వివరించారు. డాక్టర్ మంగమ్మ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనవు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిప్యూటీ కమిషనర్ను కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వి ప్రశాంతిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి వూలబొకే ఇచ్చి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులపై డీసీ తో చర్చించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృాఎద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.అదేవిధంగా చెరువుల సుందరీకరణ, పార్క్ లు అభివృాఎద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృాఎద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృఎషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

# కర్మన్ ఘాట్‌లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

## మహిళలతో అంగరంగ వైభవంగా అమ్మవారికి కుంకుమార్చన పూజ





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కర్మన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో బుధవారం ఉదయం వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి మహా అభిషేకం ,గణపతి హోమం, సుమారు ఆరువందల మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి జయంతి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ బుగ్గారవు దయానంద్ గుప్తా, అబ్రాబాద్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. దాతల సహకారంతో అమ్మ వారి జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ పసునూరి శ్రీనివాస్ గుప్తా తెలిపారు.

అమ్మవారి జయంతి కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు జయంతి ఉత్సవంలో పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జయంతి ఉత్సవంలో చంపాపేట్, హస్తినాపురం, కర్మన్ ఘాట్, బడంగ్పేట్ తదితర ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారి వనపర్తి బద్రీనాథ్ గుప్తా, జిల్లా వాసవి అధ్యక్షులు బచ్చు మహేష్ గుప్తా ,రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు దుదిల్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శి కొండూరు రాధిక కోశాధికారి తేరేటిపల్లి విజయలక్ష్మి, జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు నీలా మధుసూదన్ గుప్తా ,పద్మ రాము గుప్తా ,చీకటి మల్ల కవిత, వీర బొమ్మ రజిత ,నీలాంటి ధనంజయ, మునగ కవిత మరియు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచి కంటెంట్ అందించినప్పుడే.. ఇన్ ఫ్లూయెన్సర్స్‌కు విజయం దక్కుతుంది

▶▶ హై బిజ్ టీవీ డిజిటల్ మీడియా.. ఇన్ ఫ్లూయెన్సర్ అవార్డ్సులో పేర్కొన్న ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఐఏఎస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మంచి కంటెంట్ ను అందించినప్పుడే ఇన్ ఫ్లూయెన్సర్స్, డిజిటల్ క్రియేటర్స్ కు విజయం దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఐఏఎస్ సూచించారు. చాలా మంది రకరకాల కంటెంట్ ను స్రూష్టిస్తుంటారని.. కానీ బాధ్యతతో అది చేసినప్పుడే వీక్షకుల్లో నమ్మకం పెరుగుతుందని చెప్పారు. హై బిజ్ టీవీ డిజిటల్ మీడియా, ఇన్ ఫ్లూయెన్సర్ అవార్డ్స్ - 2025కి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విజేతలకు బహుమతు లు అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని హెచ్ ఐసీసీ నోవాటెల్ లో ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఇందులో నీరబ్ కుమార్ ప్రసాద్ ప్రసంగం ఆకట్టుకుంది. ఆయన వేసిన పంచ్ డైలాగ్స్ కు అక్కడున్న వారంతా చప్పట్లతో హోరెత్తించారు.

నటులు శివారెడ్డి, శ్రీనాథ్ మాగంటి, గగన్ విహారి, జోగి నాయుడు, బిగ్ బాస్ ఫేం అశ్విని శ్రీతో పాటు భారతి సిమెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి, క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ పాండు రంగారావు (ఇండో నేపాల్ రుద్రక్ష ఆర్గనైజేషన్),ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ, తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు హాజరయ్యారు.

డిజిటల్ మీడియా ,ఇన్ ఫ్లూయెన్సర్ అవార్డ్స లో భాగంగా 15 మంది డిజిటల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్ కు హై బిజ్ టీవీ పురస్కారాలను ఇచ్చింది. అలాగే 50 మందికి పైగా సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్స్ ను సత్కరించింది. ఇలాంటి అవార్డులను ఇవ్వడం హైదరాబాద్ లో ఇదే తొలి సారి కావడం విశేషం.

డిఫరెంట్ కంటెంట్ ను క్రియేట్ చేస్తూ కోట్లాది మంది వ్యూయర్స్ ను..ఫాలోవర్లను సంపాదించుకున్న వారికి ఇవి దక్కాయి. తమ టాలెంట్ ను గుర్తించి హై బిజ్ టీవీ ఇలాంటి అవార్డులు ఇవ్వడం పట్ల విజేతలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రోగ్రామ్ లో భాగంగా శివారెడ్డి తన మిమిక్రీతో ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి వచ్చిన వారిని అలరించారు.

# ఘనంగా మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ ఆరాధనోత్సవం



కాప్రా, మేజర్ న్యూస్: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం బుధవారం హెచ్ బీ కాలనీలో ఘనంగా నిర్వహించారు.కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పూలమాల వేసి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూత లపాటి మల్లికార్జున, చైర్మన్ కేషోజు లక్ష్మీనారాయణ చారి, సమ్మని మురళీ చారి, శ్యామ్ సుందర్ రావు, సిద్దు చారి, నాగేశ్వర రావు, శంకర్, నాయకులు మునుగంటి రాంపద్రీప్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, వాసు చారి, భ్మీ చారి, పవన్ చారి, విష్ణు చారి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టుకార్డు కథల సంకలనం ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'చిరుకథల చిద్విలాసం ,పోస్టుకార్డుల కథలు' పుస్తకావిష్కరణ నఫీజ్‌రెసిడెన్సీ ఏసిగార్డ్సులో నిర్వహించారు. జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈపుస్తకాన్ని తెలంగాణ ప్రభుత్వ పూర్వసలహాదారు డా.కేవీ రమణాచారి ఆవిష్కరించారు. 'సాంస్కృతిక బ్రహ్మ' గుదిబండి వెంకటరెడ్డి సంపాదకత్వంలో ఈ పోస్టుకార్డు కథల సంకలనం రూపొందింది. 84కథలు ఉన్నాయి.ఒకరి ఇష్టాఇష్టాలు మరొకరు తెలుసుకుని వాటినీ తీర్చినపుడే కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని డా.కేవీపేర్కొన్నారు.అంతర్లీనంగా సందేశంతో కూడిన ఈ కథలు తెలుగు సాహిత్యంలో ఓ వినూత్నప్రయోగమని డా.కేవీ అభినందించారు.డా.ఓలేటి పార్వతీశం,లంకలక్ష్మీనారాయణ,పొత్తూరి సుబ్బారావు అతిథులుగా పాల్గొన్నారు. వడ్లకొండ వెంకటరావుకు ఈ పుస్తకాన్ని అంకితమిచ్చారు.

# కలియుగ భగవానుడు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ట్యాంక్‌బండ్‌పైన వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రత్యేకపూజలు, ప్రసాద వితరణ,అన్నదానం నిర్వహించారు. మంత్రి పొన్నంప్రభాకర్,తెలంగాణ శాసన సభ తొలి స్పీకర్ మధుసూదనాచారి,బీసీకమిషన్ ఛైర్మెన్ నిరంజన్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ,కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు,విశ్వబ్రాహ్మణ సమాజానికి చెందిన నేతలు పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఉత్సవ సమితి ,విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వేడులు జరిగాయి. కన్వీనర్ అడ్లూరి రవీంద్రాచారి ఆధ్వర్యంలో జరిగింది.మతాలు కులాలకతీతంగా ,దురాచారాలను పారద్రోలేందుకు తనజీవితాంతం కృషిచేసిన సంఘసంస్కర్త శ్రీమద్విరాట్ పోతులూర వీరబ్రహ్మేంద్రస్వామి.అన్ని కులాలు మతాల వారిని తన శిష్యులుగా చేసుకున్న గొప్ప ఆధ్యాత్మిక గురువు వీరబ్రహ్మేంద్రస్వామి. సిద్దయ్య(ముస్లీం), కక్కయ్య (దళితుడు)-లను శిష్యులుగా చేసుకున్న గొప్పగురువు బ్రహ్మం.లోకకళ్యాణం కోసం అనంతకాలంలో తపస్సు చేస్తున్న దైవం వీరబ్రహ్మేంద్రస్వామి అని మదన్‌మోహన్(విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు) నేత పేర్కొన్నారు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణే స్వామి లక్ష్యమన్నారు.అధికారికంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి, ఆరాధనోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూచించారు.,బైరోజు రవీంద్రాచారి,కౌలేజగన్నాథం,మారోజు వినోద్‌కుమార్,రాఘవేంద్ర(విశ్వకర్మ ఫౌండేషన్),దానకర్ణాచారి పాల్గొన్నారు. కుందారం గణేషాచారి,కే.లలిత కవయిత్రి,తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్, విశ్వకర్మ ఫౌండేషన్ సభ్యులు మహరాజ రవీంద్రాచారి, చింతోజు మాధవరావు,సంకోజు రాఘవేందర్,రాగిశోభన్,,శ్రీనివాసులు,అర్జున్ రాఘవ పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టర్మినల్ కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలి : వీఎస్ బోస్



కాప్రా, మేజర్ న్యూస్: నాణ్యత లోపంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టర్మినల్ కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు వి ఎస్ బోస్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో చర్లపల్లి శాటిలైట్ రైల్వే టెర్మినార్ ప్రధాన ముఖద్వారం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుమారు 450 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే స్టేషన్ లో చిన్నపాటి వర్షానికే పైకప్పు ఊడి పోవ డంతో ప్రతి ఒక్కరూ విస్మయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా టీడీపీ నేత కందికంటి అశోక్ కుమార్ గౌడ్ వివాహ వార్షికోత్సవం



కాప్రా, మేజర్ న్యూస్: తెలంగాణ తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, జిల్లా ఆడ హాక్ కమిటీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ వివాహ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు ఆయనను కలిసి వివాహ వార్షికత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కాప్రా నాయకులు టి వి హరికృష్ణ, వెంకటేష్, అజయ్, మోహిత్ తదిత రులు అశోక్ కుమార్ గౌడ్ ను కలిసి పూలబొకే అందచేసి హార్దిక శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వాల కార్డ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గం నాయకులు గడ్డమీది రాములుయాదవ్, పాండు రంగంగౌడ్, టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ శివనంద్, పలువురు సీ నియర్ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

# మందులు వాడకపోవడం వల్లే ఆస్తమా తీవ్రత,

● తగిన చికిత్సతో తగ్గించుకోవడమే ఏకైక పరిష్కారం ● కామినేని ఆస్పత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ ఇ. రవీంద్రరెడ్డి




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆస్తమా ఉందని గుర్తించిన తర్వాత కూడా మందులు సరిగా వాడకపోతేనే దాని తీవ్రత ఎక్కువ అవుతుందని కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఇ.రవీంద్రరెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ఆస్తమా డే సందర్భంగా ఆయన సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా. సుభాకర్ కంది, కన్సల్టెంట్ పల్మనాలజిస్టు డా. డి.ఎస్ సౌజన్య, డా. భరత్ జనపాటిలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, లక్షణాలు, చికిత్స వివరాలు తెలిపారు. చాలామంది వైద్యులకు చూపించుకున్న తర్వాత ఇచ్చిన మందునే ఎప్పటికీ వాడడం, కొన్నాళ్లు వాడి ఆపేయడం చేస్తుంటారు. దానివల్ల సరిగా తగ్గదు..కొంతమంది ఎప్పటికప్పుడు వైద్యులు సూచించిన మందులే వాడుతుంటారు. వీరికి ఆస్పత్రిలో చేరాల్సిన అవసరమే రాదు. ఇక కొందరు వైద్యులు కూడా రోగులతో తగినంత సమయం వెచ్చించలేకపోతు న్నారు.దానివల్ల రోగి గురించి పూర్తిగా తెలుసుకోకుండానే మందులు ఇవ్వడం, సరిగా పనిచేయకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కామినేని ఆస్పత్రికి అన్ని వయసుల రోగులూ వస్తారు. ఆస్తమా అనేది చిన్నవయసులోనే బయటపడుతుంది. కొందరికి యుక్తవయసులో వస్తుంది. అరుదుగా 60 ఏళ్ల దాటినవారిలోనూ వస్తోంది.దాన్ని వాళ్ల వయసు తో వచ్చిన సమస్యగా భావించి వదిలేస్తారు. కానీ, జన్యుపరమైన కారణాల వల్ల వారికి ఆ వయసు దాటిన తర్వాతే ఆస్తమా మొదలవుతుంది. మా దగ్గరకు వచ్చేవారిలో కొందరికి తక్కువగా ఉంటుంది. కొందరికి కేవలం కొన్ని సీజన్లలోనే వస్తుంది. కొందరు పూర్తిగా స్టెరాయిడ్ల మీదే ఆధారపడతారు, కొందరికి అస్సలు పడవు. సాధారణంగా కామినేని ఆస్పత్రి లో మా వద్దకు వచ్చిన రోగులను ఓపీలోనే పరీక్షిస్తాము. వాళ్లకు మందులు రాసిస్తామన్నారు. ఆస్తమా అనేది దీర్ఘకాల వ్యాధి. దానికి చికిత్స కూడా ఎక్కువ కాలమే ఇవ్వాలి. పైగా ఇన్హేలర్ వాడడం వల్ల దుష్ప్రభావాలు ఏమీ ఉండవు. మొత్తం ఇన్హేలర్ వాడేవారిలో 30-40% మంది సరిగా తీసుకోరు. ప్రధానంగా ఆయాసం లక్షణాలు తగ్గిన తర్వాత దీనిపై దృష్టిపెట్టరు.ఆస్తమా అనేది వారసత్వంగా వచ్చే జన్యుపరమైన వ్యాధి,పుట్టుకతోనే వస్తుంది. కొందరికి తర్వాతి దశల్లో బయటపడుతుంది. మనం తీసుకున్న గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లేందుకు శ్వాసనాళాలు ఉంటాయి. పౌడర్, దుమ్ము, తీవ్రమైన వాసనలు పీల్చినప్పుడు ఆస్తమా లేని వ్యక్తులకు అయితే దగ్గు వస్తుంది. అదే ఆస్తమా ఉన్న వారికి శ్వాసనాళాలు సన్నబడిపోతాయి, అందువల్ల దగ్గుతో పాటు ఊపిరితిత్తులు పట్టేసినట్లు ఉండి, విపరీతంగా ఆయాసం వస్తుంది. ఆస్తమా ఉందా లేదా అని తెలుసుకోవడానికి పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పీఎఫ్టీ) చేస్తాం. దానికి మహా అయితే 10 నిమిషాలు పడుతుంది. చికిత్స కూడా చాలా సులభం. రోటో క్యాప్స్, ఇన్హేలర్ లేదా నెబులైజేషన్ లాంటివి ఉంటాయి. ఊపిరి పీల్చేటప్పుడు పిల్లికూతల్లాంటివి వచ్చినా, దగ్గు బాగా ఎక్కువగా వస్తున్నా, నడిస్తే ఆయాసం వచ్చినా ఆస్తమా ఉందని అనుమానించాలి. తర్వాత పీఎఫ్టీ పరీక్ష చేయించుకుంటే ఆస్తమా ఉందా లేదా, ఏ స్థాయి లో ఉందనేది స్పష్టంగా తెలుస్తుంది. ఆస్తమా రాకుండా ఏమీ చేయలేం. వస్తే వెంటనే చికిత్స చేయించుకోవాలి. కామినేని ఆస్పత్రిలో సగటున ఏడాదికి వెయ్యిమంది వరకు ఆస్తమా బాధితుల కు చికిత్సలు చేస్తున్నాం అని డాక్టర్ ఇ.రవీంద్రరెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం

## : నిరుగొండ జగదీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగ దీష్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ఆనంద్ బాగ్ లోని అష్టభుజిదేవి ఆలయం నుండి - బాలాజీ అపార్ట్ మెంట్స్ వరకూ రూ 17 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించను న్న సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం తో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాలనీవాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ...కాలనీ వాసులు గతంలో తన దృ ష్టికి తీసుకుని వచ్చిన సమస్యను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి, నేడు సీసీ రోడ్డు వేయిస్తున్నామని చెప్పారు. తాము కోరిన వెంటనే కాలనీలో సీసీ రోడ్డు వేయిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, సహకరిం చిన జగదీష్ గౌడ్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుధాకర్ శర్మ, ఆనంద్ బాగ్ అసోసియే షన్ అధ్యక్షులు మురళీకృష్ణ, శ్రీధర ఎంక్లేవ్ శాస్త్రి, శ్రీనివాస్




,సుబ్రహ్మణ్యం,రవీంద్ర,గీత,సత్య, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సతీష్, శ్రీకాం త్,జనార్దన్,బంటి,నవీన్,కోటేశ్వర్,బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుకింగ్ పోటీలో విజేతగా రీజెన్సీ కళాశాల



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): యువ చెఫ్స్ లో ఉన్న నైపుణ్యం, సృజనాత్మక తను వెలికితీసే ఉద్దేశంతో తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ (టీసీఏ)రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టీసీఏ క్యులినరీ లీగ్ 2.0 పోటీలో రీజెన్సీ కళాశాల విజేతగా నిలిచింది. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో ఐదు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. అవి..వరంగల్ గ్లోబల్ కళాశాలలో మిల్లెట్ మానియా, నిజామాబాద్ ఇన్ఫినిటీ కళాశాలలో తెలంగాణ ఫుడ్ చాలెంజ్, కరీంనగర్ కిమ్స్ కళాశాలలో బిర్యానీ వెర్సస్ పులావ్, హైదరాబాద్ ఐఐహెచ్ఎంసీఏలో ది ఆర్ట్ ఆఫ్ ప్లేట్, హైదరాబాద్ రీజెన్సీ కళాశాలలో నియో తెలంగాణ నిర్వహించారు. ప్రతి విభాగంలో ఉత్తమంగా నిలిచిన రెండు బ్రాండాలు గ్రాండ్ ఫినాలేకి అర్హత సాధించాయి. ఈ ఫినాలే ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, హైదరాబాద్ (ఐహెచ్ఎం-హైదరాబాద్) వేదికగా జరిగింది. ఇది కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖకు చెందిన కేంద్ర ప్రభుత్వ సంస్థ. ఈ పోటీ ద్వారా రాష్ట్రంలోని యువతలో వంటపై మక్కువ కలిగేలా చేయడం,స్థానిక వంటకాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. 'రైస్ కుకింగ్ ఛాలెంజ్' ఇది సృజనాత్మకతకు పరీక్ష ఈ గ్రాండ్ ఫినాలేలో పోటీదారులు గంటన్నర పాటు సాగిన రైస్ కుకింగ్ ఛాలెంజ్ లో తలపడ్డారు. ఈ పోటీలో పాల్గొన్న వారికి ముందుగా తెలియని పదార్థాలు ఇచ్చారు. ఆ పదార్థాలు ఉపయోగించి ఒక వంటకం తయారు చేయాలి. ఇది వారి సృ జనాత్మకత, తక్షణ ఆలోచనశక్తి, వంట నైపుణ్యానికి సవాల్గా నిలిచింది. ఈ టీసీఏ క్యులినరీ లీగ్ 2.0 విజేతగా హైదరాబాద్కు చెందిన రీజెన్సీ కాలేజ్ ఆఫ్ క్యులినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్మెంట్ ఎంపికైంది. ఈ విజయం రీజెన్సీ కళాశాల యువ చెఫ్లలో ఉన్న ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెఫ్ ధర్మేందర్ లాంబా మాట్లాడుతూ, ఇది తెలంగాణ వంట కళకు గర్వకారణం అన్నారు.ఇది ఒక పోటీ మాత్రమే కాదని, తెలంగాణలో ఉన్న స్థానిక వంటకాలను గుర్తించేందుకు, భవిష్యత్ చెఫ్లను ప్రోత్సహించేందుకు రూపుదిద్దుకున్న ఒక ఉద్యమంగా నిలిచిందన్నారు.

# అన్నపూర్ణ ఎస్టేట్లో ఉప్పలపాటి రఘు సంతాపసభ

## నివాళ్లు అర్పించిన భక్త బృందం, పారిశ్రామికవేత్తలు



కాప్రా, మేజర్ న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎబికె భక్త బృందం గురుస్వామి ఉప్పలపాటి రఘు మరణం తీరని లోటు అని అయప్ప భక్త బృ ఎందం గురుస్వామి వాసిరెడ్డి శివప్రసాద్ అన్నారు.ఇటీవల కాప్రా సర్కిల్ పరిధిలోని భవానినగర్ కాలనికి చెందిన రఘు అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సందర్భంగా అన్నపూర్ణ ఎస్టేట్లో అయప్ప భక్త బృందం అధ్వర్యంలో ఉప్పలపాటి రఘు సంతాప సభను నిర్వహించారు.పలువురు రాజకీయ పార్టీల,నాయకులు, పారిశ్రామిక వేత్తలు,స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై నివాళ్లు అర్పించారు,అనంతరం రఘు సేవలను గుర్తు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు గోవిందరెడ్డి, కాప్రా చిన్నతరహ పరిశ్రమల సమఖ్య అద్యక్షుడు యాదయ్య, కార్యదర్శి విద్యాసాగర్, టిడిపి నాయకులు టిజికె మూర్తి, నాగభైరవ సాంబశివరావు, నల్లినేని వాసు, ఉప్పలపాటి మధు, అయప్ప భక్త బృందం రాంమోహన్ రావు, వాసిరెడ్డి శివప్రసాద్, ఎస్ఆర్ శ్రీనివాస్, బదర్ల సాంబయ్య, కొత్తపల్లి రాంబాబు, శేషు, నరేష్, బోను, కొండల్ రావు, అశోక్ గౌడ్, బి.శ్రీనివాసులు, పాపరావు ,మధుకర్ రెడ్డి,అయప్ప భక్తబృఎందం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'తో భారతావని గర్విస్తుంది

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 'ఆపరేషన్ సిందూర్' హర్షనీయమని, పాకిస్థాన్ లోని ఉగ్రస్థావ రాలపై భారత రక్షణ దళాలు దాడి జరిపి, పల్గామా దాడికి ప్రతీకారం తీర్చుకు న్నందుకు ప్రతి భారతీయుడు గర్వపడుతు న్నారని 'భారత్ మాతాకీ జై' అని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఉగ్రవాద శిబిరాలపై మిస్సైల్స్ తో మెరుపు దాడి చేసిన భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. ఉగ్రవాదం ఏ స్థాయి లో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా మాన వాళికి నష్టం కల్గించేదేనని తెలిపారు. అలాం టి వారు ఏనాటికైనా అంతమవ్వాల్సిందేన న్నారు. మతం అడిగి అమాయకుల ప్రాణాల ను తీసిన ఇలాంటి నరరూప రాక్షసులు భూమికి భారమేనన్నారు. ఇతర మతస్తుల ను చంపమని ప్రోత్సహించే ఉగ్రవాదం ప్రపం చానికి ప్రమాదకరమన్నారు.వీళ్లకి ప్రపంచం లో బ్రతకడానికి హక్కు లేదని, ఇలాంటి ఉగ్ర మూకలను అంతం చేయాల్సిందేనని కార్పొరేటర్ సునీత యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూలపల్లి జగదీష్ యాదవ్ ,మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మే ఫ్లవర్ గ్రాండ్ అపార్ట్మెంట్ల సముదాయంలో మాక్ డ్రిల్ పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ గౌతమ్



కాప్రా, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సైరన్ మోగగానే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ మే ఫ్లవర్ గ్రాండ్ అపార్ట్మెంట్ల సముదాయంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు ఫైర్, మెడికల్ హైడ్రా వివిధ శాఖల సంయుక్త సహకారంతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ మాక్ డ్రిల్ ను పర్యవేక్షించారు

# స్వదేశ్ నుండి మదర్స్ డే గిఫ్ట్ గైడ్

## ప్రేమ వారసత్వాన్ని కలిసే ప్రదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్: ఈ మదర్స్ డే, మాతృత్వం యొక్క సారాన్ని అర్థాన్ని కలిగి ఉన్న బహుమతితో జరుపుకోండి- ఇది కళానైపుణ్యం యొక్క ఆత్మను సంప్రదాయం యొక్క వెచ్చదనాన్ని కలిగి ఉంటుంది. స్వదేశ్ లో,ప్రతి సృష్టి ఒక ఉత్పత్తి కంటే ఎక్కువ; ఇది భారతదేశం యొక్క శాశ్వత చేతివృత్తుల వారసత్వం యొక్క హృదయపూర్వక వ్యక్తీకరణ,దాని రూపకర్తలు- మన చేతివృత్తుల హృదయం భూమి యొక్క వారసత్వంతో నిండి ఉంది. భారతదేశం యొక్క హస్తకళా నైపుణ్యం భావోద్వేగం రెండింటినీ గౌరవించే హస్తకళా సంపద యొక్క క్యూరేటెడ్ సేకరణను స్వదేశ్ అందిస్తుంది. సంక్లిష్టంగా చిత్రించిన పిచ్వాయ్ గోండు కళాఖండాల నుండి తంగ్కా,తంజావూరు పెయింటింగ్స్ యొక్క శుద్ధి చేసిన అందం వరకు ప్రతి భాగం భారతదేశపు మాస్టర్ కళాకారుల అద్భుతమైన నైపుణ్యం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. పటాన్ పటోలా బనారసి చీరల సొగసైన ఛాయలు ,బెంగాల్ యొక్క ప్రకాశవంతమైన కాటన్లు చేతితో అల్లిన తుస్సార్ యొక్క మృదువైన మెరుపులలో కళాత్మకత కొనసాగుతుంది. ఈ ఇంటి కోసం, స్వదేశ్ స్పర్శ సంప్రదాయం యొక్క వేడుకను అందిస్తుంది- జైపూర్ నుండి నీలి కుండలు, కర్ణాటక నుండి సున్నితమైన బిద్రి కుండీలు కాశ్మీర్ నుండి సంక్లిష్టంగా చెక్కిన వాల్నట్ కలప. చేతితో అలంకరించిన మైసూర్ రోజ్ వుడ్ ఫర్నిచర్ తర్కాశి యొక్క మెరిసే చాతుర్యం - ఇక్కడ ఇత్తడి దారాలను కలపలో పొందుపరిచారు. రోజువారీ వస్తువులను వారసత్వంగా మారుస్తాయి. విలాసవంతమైన కాశ్మీరీ కార్పెట్లు, బనారసి గృహ వస్త్రాలు నిశ్శబ్ద శోభతో ఇంటిని చుట్టుముడతాయి. స్వదేశ్ లోని ఆభరణాల సేకరణ కూడా అంతే ఆకర్షణీయంగా ఉంటుంది, చక్కటి వివరణాత్మక పార్థాష్ థప్పా వర్క్, ప్రకాశవంతమైన డాంక్ పోల్కి నెక్లెస్ లు సున్నితమైన వెండి ట్రింకెట్ బాక్సులు- ప్రతి ముక్క అలంకరణ వారసత్వాన్ని ప్రతిధ్వనిస్తుంది.

# వివిసీ మోటార్స్ నూతన మహీంద్రా షోరూమ్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ కార్ డీలర్లైన వివిసీ మోటార్స్ ఓల్డ్ బోయిన్ పల్లిలో నూతన మహీంద్రా షోరూమ్ను ప్రారంభించింది. దాదాపు 6,500స్క్వేర్ఫీట్ గల అతి విశాలవంతమైన షోరూమ్ను అలాగే ఎల్.బీ నగర్లోని జిల్లెలగూడలో అతిపెద్ద సెర్వీస్ సెంటర్ను ప్రారంభించింది. వివిసి మోటార్స్ మానేజింగ్ డైరెక్టర్ వివి రాజేంద్రప్రసాద్, వివిసి మహీంద్రా షోరూమ్ సీఈఓ వీరేన్ చౌదరిలు కలిసి నూతన మహీంద్రా షోరూమ్ మరియు బాడీ షాప్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివి రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. మా వివిసి మోటార్స్నుంచి ఇక్కడ ఓల్డ్ బోయిన్ పల్లిలో అత్యంత విశాలవంతమైన షోరూమ్ను అలాగే ఎల్బీ నగర్లోని జిల్లెల గూడలో అధునాతన సెర్వీస్ సెంటర్ను స్టార్ట్ చేయడం సంతోషంగా ఉందని,ఈ షోరూమ్ గ్రాండ్ లాంచ్ కూడా ఈ నెలలో ఉంటుందని, ఇక్కిడి బాడీ షాప్లో ఒకే సమయంలో 18 కార్లను సర్వీస్ చేసి ఇవ్వగలమని, ఇదివరకే మాకు హైదరాబాద్లోని కొత్తగూడ,హైటెక్ సిటీ, ఈ.సీ.ఐ.ఎల్,కూకట్ పల్లి లో అత్యాధునిక సెర్వీస్ సెంటర్స్ ఉన్నాయని ఇప్పుడు కొత్తగా ఎల్.బీ నగర్లోని జిల్లెలగూడలో కూడా స్టార్ట్ చేయడం సంతోషంగా ఉందని, అలాగే బాచుపల్లిలో కూడా సెర్వీస్ సెంటర్ ఉందని తెలిపారు. అలాగే కొత్తగూడ,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,శంషాబాద్, అత్తాపూర్, ఘట్కేసర్,నాచారం,ఈ.సీ.ఐ.ఎల్,ఎల్బీనగర్,మలక్పేట్,హిమాయత్ నగర్, సనత్నగర్,కొం పల్లి,బాచుపల్లి, కొత్తగూడెం,భద్రాచలం,సత్తుపల్లిలో మా



షోరూమ్స్ ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా ఓల్డ్ బోయిన్ పల్లిలో కొత్త షోరూమ్ని ప్రారంభించామని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త మహీంద్రా థార్ కార్ను ఫస్ట్ డెలివరీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో షోరూమ్ సిబ్బంది కస్టమర్లు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాలనీలలో అంతర్గత సిసి, బి.టి రోడ్లు మంజూరు చేయండి

## జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ కర్ణన్‌కు విన్నవించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి, పాల్గొన్న కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అంతర్గత సి.సి రోడ్లు, బి.టి రోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ కర్ణన్‌ను కలిసి విన్నవించారు. డివిజన్ పరిధిలోని ఎస్.కె.డి నగర్, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, సచివాలయనగర్, హరిహరపురం కాలనీ, వైదేహినగర్ కాలనీ, సాయిరాంనగర్ కాలనీ, విజయపురి కాలనీ ఫేస్-1, విజయపురి ఫేస్ -2, వెంకటేశ్వర కాలనీ, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ, టీచర్స్ కాలనీ ఫేస్ -2, గాయత్రినగర్, గాయత్రినగర్ ఫేస్ -4, విజయ్‌నగర్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, గాయత్రినగర్ కాలనీ ఫేస్ -2 కాలనీలలో కాలనీ అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కోసం, శివసింధూ చౌరస్తా నుండి మెడికల్ అండ్ హెల్త్ కాలనీ వరకు బిటి మెయిన్ రోడ్డు వేయాలని కమీషనర్‌ను కోరుతు వినతి పత్రం అందజేశారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ ఆర్.వి కర్ణన్ త్వరలో నే నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి శత కోటి వందనాలు



## ఉగ్రవాదం ఎక్కడ ఉన్న అరికట్టాలి బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై ఉక్కు పాదం మోపిన భారత ఆర్మీకి శతకోటి వందనాలు అని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ అన్నారు. పెహల్గామ్‌లో అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకున్న పాకిస్థాన్ పాకిస్థాన్ ఉగ్రవాదుల స్థానాలపై రెట్టింపు ధీటుగా సమాధానం ఇచ్చిన భారత ఆర్మీకి డాక్టర్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఉగ్రవాదులు ఎక్కడ ఉన్న అరికట్టాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సనాతన ధర్మ విజయం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నవ చండీ హోమం పూర్ణాహుతి సమయం లోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యం లో పాకిస్తాన్ లోని నవ ఉగ్ర వాదుల స్థావరాలను పేల్చేయడం సనాతన ధర్మానికి పేరు అని తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ పేర్కొన్నారు. పూర్ణాహుతి కార్యక్రమంలో పై మాటలు అన్నారు. గత 10 రోజులుగా సువర్ణ భారతీ గో శాల లో ఆది శంకరాచార్య జయంతి ఉత్సవాలు జరుగుతు న్నాయి ఆ సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఆది శంకర భక్త సమాజం అధ్యక్షులు టి రమేష్ గుప్తా దంపతులు, గుండా మల్లయ్య గుప్తా, కే. సతీష్, ఇతరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి, ప్రవచన కర్త డాక్టర్ అనంత లక్ష్మి ప్రత్యేక అతిథులుగా హాజరు అయ్యారు.

# అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులు పరిశీలించిన విజయ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గం లోని ఖైరతాబాద్ డివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను జి.హెచ్.ఎం.సి డి.ఈ చైతన్య తో కలిసి ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పరిశీలించారు. ఖైరతాబాద్ లో జిహెచ్ఎంసి ప్లేగ్రౌండ్ (శాఖ గ్రౌండ్) లో 18 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న స్పోర్ట్స్ రూమ్, టాయిలెట్స్, గ్రౌండ్ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సి.ఐ.బి కోటర్స్ శ్రీనివాస్ నగర్ ఖైరతాబాద్ లో 25 లక్షల రూపాయల వ్యాయంతో జరుగుతున్న సి.సి రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి సిబ్బంది తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గేమింగ్ , ఈ - స్పోర్ట్స్ రంగంలో వ్యూహాత్మక ఒప్పందం

## జీడీఏఐ, ఎస్ఈపీసీల మధ్య భాగస్వామ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న గేమింగ్, ఈ-స్పోర్ట్స్ రంగంలో సహకారం, ఆవిష్కరణలు వృద్ధిని ప్రోత్సహించే దిశలో భాగంగా ఇటీవల జరిగిన వేవ్స్ సమ్మిట్-25లో భారత గేమ్ డెవలపర్స్ అసోసియేషన్(జీడీఏఐ), కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన సర్వీసెస్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(ఎస్ఈపీసీ) మధ్య వ్యూహాత్మక ఒప్పందం(ఎంఓయూ) కుదిరినట్లు ఎస్ఇపీసీ డైరెక్టర్ జనరల్ డా. అభయ్ కుమార్ సిన్హా, చైర్పర్సన్ శ్రీధర్ ముప్పిడి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా భారతదేశ యువతను, పరిశ్రమను సిద్ధం చేయడంలో భాగంగా నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. గేమింగ్, ఈ-స్పోర్ట్స్, ఇతర టెక్నాలజీల సహకారంతో ఈ రంగంలో దేశ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు తాము నిబద్ధతతో ఉన్నట్లు ప్రకటించారు.

# రవీంద్రభారతిలో సులోచన కళాక్షేత్రం వారి 7వ వార్షికోత్సవం




రవీంద్రభారతి, మేజర్న్యూస్: బుధవారం రవీంద్రభారతిలోని మెయిన్ హాలులో సులోచన కళాక్షేత్రం వారి 7వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా జరిగిన నృత్య పోటీలలో నగరం నలుమూలల నుండి చిన్నారి నృత్య కళాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. సులోచన కళాక్షేత్రం వ్యవస్థాపకులు వేముల రాధిక ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ శాస్త్రీయ సంగీత కళలను ప్రోత్సహించే విధంగా చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. అలాగే నాట్య గురువుల వద్ద శిష్యరికం చేయించి ఎంతో ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని అన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ ఎస్ఎన్ఏ అవార్డు, హంసా అవార్డుల గ్రహీత డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్, సెంట్రల్ ఎస్ఎన్ఏ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సిద్ధార్థ కళాపీఠం (కూచిపూడి), సిసిఎస్ ఇన్స్పెక్టర్ పల్లె పద్మ, సీనియర్ జర్నలిస్ట్ గడ్డం సతీష్, డ్యాన్స్, మ్యూజిక్ టీచర్ కె. రేవతి పాల్గొని మాట్లాడుతూ చిన్నారి కళాకారులను అభినందించారు. ఈకార్యక్రమాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహించిన సులోచన కళాక్షేత్రం వ్యవస్థాపకులు, డైరెక్టర్ వేముల రాధికను ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు అభినందించారు. ఈ నృత్య పోటీలలో పాల్గొని విజయం సాధించిన చిన్నారులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు ఇచ్చి సత్కరించారు. ఈకార్యక్రమం విజయవంతం కావడానికి కారకులైన భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు సంస్థ నిర్వాహకులు వేముల రాధిక కృతజ్ఞతలు తెలిపారు.




# ఆపరేషన్ సింధూర్ భారత సైనిక నిబద్ధతకు గుర్తు

## - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ ఒక విజయం కాదు, అది భారత సైనికుల అఖండ నిబద్ధతకు గుర్తు అని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఎల్.బి నగర్ చౌరస్తా మన్సూరాబాద్ డివిజన్ లో పీ ఓ కే సిందూర్ లో నిన్న జరిగిన పాక్ టెర్రరిస్టులపై మన భారత సైనికుల చేసిన దాడులకు మద్దతుగా ప్రతి భారత పౌరుడు ఉండాలని తెలియజేస్తూ కార్పొరేటర్ ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు తినిపించుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మా దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి యుద్ధ భూమిలో విజయం సాధించిన మా భారత సైనికుల సాహసం అంతులేనిదని, 'ఆపరేషన్ సిందూర్' విజయోత్సవం మా దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనకార్యమన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతి జవానుకీ, ప్రతి సైనికాధికారికీ, మన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి హృ ఎదయపూర్వక కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, రంగా రెడ్డి, జగన్, శ్రీధర్ గౌడ్, కిరణ్, మాధవి, విజయ్ శ్రీ,ముత్యం రెడ్డి, కడారి యాదగిరి, రాఘవేందర్, కిరణ్ రెడ్డి, అనిల్, ధర్మేందర్, మధుకర్, మహేష్, జయ తేజ, ఎల్లారెడ్డి, నవీన్ షా,శేఖర్ మరయు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గీతిక కూచిపూడి అకాడమీ వార్షికోత్సవం

అమీర్ పేట,మేజర్ న్యూస్: తమ సంస్థ 20 సంవత్సరాలను విజయవంతంగా పూర్తి చేసుకుందని సనత్ నగర్ కు చెందిన శ్రీ గీతిక కూచిపూడి అకాడమీ అధ్యక్షుడు అనంతకృాఎష్ణ తెలిపారు.27 వ వార్షికోత్సవ విషయమై ఆయన బుధవారం మాట్లాడుతూ ఉత్సవ కార్యక్రమాలను రవీంద్రభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించామన్నారు.తమ అకాడమీకి చెందిన 200ల మందికి పైగా చిన్నారులు తమ అద్భుతమైన నృాఎత్య ప్రదర్శనలతో వీక్షకులను మైమరపించజేశారన్నారు.సంప్రదాయ నృాఎత్య కళకు ఉన్న ప్రాధాన్యం కళ్ళకు కట్టారని వివరించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన గుట్టల బాల ప్రభాకర్ రావు చిన్నారులకు ఆశీర్వచనం అందించి దీవించారన్నారు.అదే విధంగా రూ.25వేలను బహుమతికి అకాడమీకి అందజేశారన్నారు.ఈవార్షికోత్సవ కార్యక్రమానికి ఉదయ్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీతిపూడి శ్రీకాంత్, చిన్నారుల తల్లిదండ్రులు అధిఖ సంఖ్యలో హాజరైనట్లు వెల్లడించారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ పలు ప్రాంతాల్లో బుధవారం ఘనంగా శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# దాడులు జరిగినప్పుడు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : చందానగర్ సీఐ




నల్లగండ్ల అపర్ణ నియో మాల్,లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద మాక్ డ్రిల్

చందానగర్,మేజర్ న్యూస్ : పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. ఈ క్రమంలో చందానగర్ సీఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ఆర్ పి ఎఫ్ పోలీసులతో కలిసి నల్లగండ్ల అపర్ణ నియో మాల్,లింగంపల్లి రైల్వే స్టేషన్ లలో మాక్డ్రిల్ నిర్వహించారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు.



# హయత్ నగర్ బస్ స్టాప్ వద్ద మాక్ డ్రిల్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ బస్టాప్ వద్ద పోలీసులు మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. హయత్ నగర్ పోలీసులు, ఫైర్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైరన్ మోగించి, ప్రజలు ఎలా అప్రమత్తం అవ్వాలో వివరించారు. కార్యక్రమంలో హయత్ నగర్ సిఐ మూవీస్ హయత్ నగర్ నాగరాజు గౌడ్, ట్రాఫిక్ చేయ్ గట్టు మల్లు, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో జానకి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదవారికి వరం

## డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



బోరబండ, మేజర్ న్యూస్ : దేశ చరిత్ర లో సన్న బియ్యం పథకం చారిత్రాత్మకంగా నిలుస్తుందని తెలంగాణ ప్రభుత్వం పేదవారికి అందిస్తున్న వరం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పథకం పంపిణీ ప్రారంభించిన నేపథ్యం లో వెంగళ రావు నగర్ లో దళిత కుటుంబానికి చెందిన బట్టలయ్య కుటుంబ సభ్యులు గీతా, నిర్మలా జ్యోతి, అభిలాష్ లతో కలసి డాక్టర్ రవి శేఖర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు.సన్న బియ్యం పంపిణీ పట్ల తెలంగాణ లోని ప్రతి లబ్ధి దారుడు సంతోషం వ్యక్తపరుస్తున్నారని ఈ సందర్భముగా డాక్టర్ రవి శేఖర్ పేర్కొన్నారు.కార్యక్రమములో సంఘ సేవకులు పీటర్ పాల్, కాలనీ వాసులు నాగరాజు,భరత్ కుమార్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ పూర్వ సంసిద్ధత చౌరవలో భాగంగా

# సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పౌర రక్షణ కార్యక్రమం అనుగుణంగా హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ ) చేపట్టిన యుద్ధ పూర్వ సన్నద్ధత చౌరవలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కాచిగూడ, రాయచూర్, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్‌ల వద్ద బుధవారం విస్తృతంగా సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించబడింది. క్లిష్టమైన పరిస్థితుల్లో అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాలను, అంతర్- సంస్థ సమన్వయాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా విస్తృత యుద్ధ పూర్వ సంసిద్ధత చౌరవలో భాగంగా ఈ డ్రిల్ చేపట్టబడింది. ఈ డ్రిల్‌ను దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్లా పర్యవేక్షణలో పౌర రక్షణ వాలంటీర్లు, బోధకులు, సంబంధిత సిబ్బంది బృందంతో కలిసి నిర్వహించబడింది. అంకితభావంతో కూడిన ఈ బృందం ఈ డ్రిల్‌లో చురుకుగా ఫాల్గొని ఊహించని అత్యవసర పరిస్థితులలో శత్రు దాడి దృశ్యాలను అనుకరించడంలో రైల్వే యొక్క మొత్తం సంసిద్ధతను అంచనా వేయడానికి దోహదం చేశారు. అదేవిధంగా రాయచూర్, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్‌ల వద్ద జరిగిన మాక్ డ్రిల్‌లో సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు , ఆర్ పిఎఫ్, రైల్వే సిబ్బంది కూడా ఫాల్గొన్నారు . మాక్ డ్రిల్‌లోని కీలక అంశాలు సంక్షోభ పరిస్థితులను అనుకరణలో రైల్వే సిబ్బంది, స్వచ్ఛంద సేవకులను చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా, ఈ చొరవ ప్రయాణీకులు మరియు రైల్వే సిబ్బందిలో విశ్వాసాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తుంది తద్వారా రైల్వే కార్యకలాపాలను మరింత సురక్షితంగా, సంక్షోభ పరిస్థితులకు ప్రతిస్పందించేలా చేస్తుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈ మాక్ డ్రిల్‌లో ఫాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ విభాగం బృందాన్ని,ఈ ఇతర సభ్యులను అభినందించారు. నిర్మాణాత్మక అత్యవసర ప్రతిస్పందన విధానాలను అమలు చేయడంలో, బహుళ-ఏజెన్సీ సహకారాన్ని పెంపొందించడంలో దక్షిణ మధ్య రైల్వే క్రియాశీలమైన విధానాన్ని ఈ డ్రిల్ సమర్థవంతంగా నిర్వహించడంలో దక్షిణ మధ్య రైల్వే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి రూపొందించిన సమగ్ర అత్యవసర ప్రతిస్పందన వ్యాయామాలను ఈ డ్రిల్ కలిగి ఉంది. ఇందులోని ప్రధాన కార్యకలాపాలు: వైమానిక దాడుల హెచ్చరిక సైరన్లను సక్రియం చేయడం, రైల్వే సిబ్బంది, ప్రయాణీకులు అత్యవసర హెచ్చరికలకు వెంటనే స్పందించేలా చూసుకోవడం. క్రాష్ బ్లాక్ అవుట్ చర్యల అమలు, అనుకరణ వైమానిక ముప్పు సమయంలో దృశ్యమానతను తగ్గించడానికి పవర్-డౌన్ ప్రోటోకాల్లను పరీక్షి ంచడం, నిర్దేశించిన భద్రతా మండలాలకు ప్రయాణీకుల సమన్వయ కదలికను సులభతరం చేస్తూ తరలింపు ప్రణాళిక రిహార్సల్స్. అగ్నిమాపక , ప్రాథమిక లైఫ్ సపోర్ట్ (బిఎల్ఎస్), ప్రథమ చికిత్స నిర్వహణ, రెస్క్యూ ఆపరేషన్లతో సహా వివిధ పౌర రక్షణ సేవల కోసం కార్యాచరణ సంసిద్ధతను తనిఖీ. చేస్తుంది.రైల్వే భద్రతా సిబ్బంది, స్థానిక అధికారులు, అత్యవసర ప్రతిస్పందన దారుల మధ్య ప్రతిస్పందన ఏకీకరణను పెంపొంది ంచడానికి ఇంటర్-ఏజెన్సీ సమన్వయ డ్రిల్. సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ప్రయాణీకుల భద్రత, రైళ్ల కార్యకలాపాల నిర్వహణలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం నిర్ధారించడంలో దక్షిణ మధ్య రైల్వే యొక్క నిబద్ధతను బలోపేతం చేయడంలో కీలకమైన దశగా ఉపయోగపడుతుంది. రియల్ టైమ్ అత్యవసర



ప్రతిబింబిస్తుందని, క్రమం తప్పకుండా శిక్షణా సెషన్లు, మాక్ డ్రిల్ల ద్వారా, దక్షిణ మధ్య రైల్వే పరిస్థితుల సంసిద్ధతను పెంపొందించడానికి, కీలకమైన మౌలిక సదుపాయాలను రక్షించడానికి మరియు సంక్షోభ సమయాల్లో ప్రయాణీకుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

## నేడు తెలుగు భాష చైతన్య సమితి – లక్ష్య సాధన ఫౌండేషన్‌ల 12 వ వార్షికోత్సవ వేడుకలు – తెలుగు భాష సదస్సు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, శ్రీ మతి నక్క వెంకటమ్మ యాదవ్, శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ అండ్ ఫౌండేషన్ సౌజన్యంతో తెలుగు భాష చైతన్య సమితి – లక్ష్య సాధన ఫౌండేషన్ ల 12వ వార్షికోత్సవ వేడుకలు, తెలుగు భాష సదస్సు, కవి సమ్మేళనం కార్యక్రమాలు ఈనెల 8వ తేదీన గురువారం ఉదయం 9 గంటల నుండి శ్రీత్యాగరాయ గాన సభలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్, లక్ష్య సాధన సమితి ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి తెలంగాణ ప్రభుత్వం చైర్మన్ డాక్టర్ బాలకృష్ణారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరవుతారని, ప్రముఖ కవి, విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, మేధావులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### కార్పోరేటర్ లచ్చిరెడ్డితో కలిసి ఎంపి ఈటెల రాజేందర్‌కు వినతి పత్రం అందజేసిన కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ – కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను వారి నివాసంలో కలసి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఎంపి ఈటెల మాట్లాడుతూ త్వరలోనే డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధి చేసే విధంగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ -1 అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్యగౌడ్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, హరిహరపురం కాలనీ ప్రధాన సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, జాయింట్ సెక్రటరీ పృధ్వీ, కార్యవర్గ సభ్యులు సత్తయ్య, సాయిగోపాల్, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరమణ, సుదర్శన్, శ్రీనివాస్‌రావు, శీకాంత్, సతీష్, పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, కిషోర్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## థలసీమియాపై ఉద్యమం చేపట్టిన హైదరాబాదీ బాలుడు సమర్థ్ కథ ప్రజల్లో ఆశ నింపుతోంది






హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రపంచ థలసీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని, హైదరాబాదులోని ఓ 15ఏళ్ల బాలుడి సేవా యాత్ర ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సమర్థ్ లాంబా అనే యువకుడు, థలసీమియా వ్యాధిపై అవగాహన కల్పించడమే కాకుండా, దాని నివారణకు కావలసిన రక్త దానం, పరీక్షలు వంటి కీలక చర్యల్లో ముందుంటున్నాడు. సామాన్యంగా ఈ వయసులో పిల్లలు చదువుల్లో దృష్టి పెడతారు. కానీ సమర్థ్, చిన్నతనంలోనే రోగులతో జరిగిన అనుభవం వల్ల, ఈ వ్యాధిపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సంకల్పించాడు.ఎవరో బాధపడుతున్నారనే సంగతి చూసిన రోజు నాకు ప్రశాంతంగా కూర్చోవడం సాధ్యపడలేదు. ఏదైనా చేయాలనే తపన కలిగింది, అని చెప్పాడు సమర్థ్. ద్వారా సమర్థ్ ప్రయాణం సమర్థ్ తన కార్యక్రమానికి అనే పేరు పెట్టి, గత సంవత్సరం నుంచి చురుకుగా పనిచేస్తున్నాడు. ఇందులో భాగంగా ఆయన చేసిన ప్రధాన కార్యచరణలు ఇవే: – రూ.7.5 లక్షలు నిధులు సమీకరించడం ఇందులో రూ.2.5 లక్షలు ప్రజల సహకారంతో, రూ.5 లక్షలు కార్పొరేట్ ద్వారా వచ్చాయి.– సామాజిక మాధ్యమాల ద్వారా 7,000 మందికి పైగా చేరుకోవడం.– హైదరాబాదులో ఐదు రక్తదాన శిబిరాలు నిర్వహించడం , , , లలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు అద్భుత స్పందన లభించింది.ఒక్కొక్కడే కాదు, ఎంతో మందికి ప్రేరణసమర్థ్ నిర్వహించిన క్యాంపులలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. మొదటి క్యాంప్ లోనే 500 మందిని సంబోధించి, 40 మందిని రక్త దానం చేయించడమే కాకుండా, బ్లడ్ బ్రిడ్జ్ వంటి యాప్ ఆధారిత సేవల గురించి వివరించాడు.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో థలసీమియా గురించి సానుకూల దృ్ఎక్పథం ఏర్పడింది. ఒక క్యాంప్ తోనే ప్రాణాలు కాపాడగలమన్న భావన అలౌకికంగా ఉంది అని పలువురు పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సమర్థ్ సేవలు హద్దులు దాటి అమెరికా వరకూ వెళ్లాయి. అతడు తన కార్యక్రమాన్ని లోని వద్ద ప్రదర్శించే అవకాశం పొందాడు. అంతేకాక, టైమ్స్ ఆఫ్ ఇండియా లో 2024 లో ప్రత్యేక కథనంగా ప్రచురింపబడింది.భవిష్యత్తు లక్ష్యాలు ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ మరియు సోషల్ ఎంటర్ప్రెన్యూర్షిప్ వైపు ఆసక్తి చూపుతున్న సమర్థ్, ను ఇతర నగరాలకు విస్తరించాలని సంకల్పించాడు. అవగాహనతో ముందస్తు పరీక్షలు జరిగితే, ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చు, అంటున్నాడు. ప్రపంచానికి పిలుపుథలసీమియా అనేది కేవలం వైద్య సమస్య కాదు, అది సామాజిక బాధ్యతా అంశం. ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, మరియు యువత కలిసి పనిచేస్తే, ఈ వ్యాధికి చెక్ పెట్టడం సాధ్యమే. సమర్థ్ పిలుపు ఇలానే ఉంది ప్రతి యువకుడు ఒక వాలంటీర్ అవ్వాలి. ప్రతి శిబిరం ఒక జీవితాన్ని కాపాడుతుంది.ఈ మే 8న, సమర్థ్ లాంబా ఒక బాలుడు ఒక మార్పు కోసం చేసిన ప్రయాణం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

## సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు పొందాలి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 07): వానాకాలం పంటల సాగు సమయం ఆసన్నమవుతున్నందున రైతులంతా ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ మురళి, డాక్టర్ ప్రవీణ్‌లు సూచించారు.పంటల సాగులో ఎరువుల వాడకాన్ని తగ్గించి పంటల మార్పిడితో నీటిని ఆదా చేసుకోవడం ద్వారా దిగుబడులు పెంచుకొని లబ్ధిపొందాలని వారు కోరారు. మాడ్గుల మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సాగులో పాటించాల్సిన మెలకువలు, సేంద్రియ ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలు, విత్తనాల ఎంపిక, ఎరువులు, పురుగుమందుల వాడకం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ మురళి, డాక్టర్ ప్రవీణ్‌లు హాజరై ఆయా అంశాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగుమందులు ఆధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు సాగుచేసిన పంటకాలం పూర్తయ్యే వరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన రసీదులను వద్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్‌నాయక్, జ్యోత్స్న, దుర్గా ప్రసన్న, ప్రియాంక, భార్గవి, నవ్య, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు జి.సురేష్, ఎస్.నిఖిత, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శత్రుపూరిత పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!

## బాలానగర్ డిసిపి సురేష్ పిలుపు




బాలానగర్ మే 7 మేజర్ న్యూస్, శత్రువూరిత పరిస్థితులను, శత్రువుల దాడుల ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ డిసిపి సురేష్ పిలువునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు బుధవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమానికి బాలానగర్ డిసిపి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి సురేష్ కుమార్ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ఇండ్లపై జరిగే దాడుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జనసందోహం ఎక్కువగా ఉన్నటువంటి హోటళ్లు, సినిమహళ్లు, ఫంక్షల్ హాల్లో కుండురంగా ఉండాలని కోరారు. అధికారిక వర్గాల నుండి వచ్చే సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని మూలాలపై ఆధారపడవద్దని సూచించారు. విధులను నిర్వహిస్తున్న పోలీసులు, మిలిటరీ అధికారులు, వాయు సేన అధికారుల ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టవద్దని కోరారు. స్థానిక కాలనీలు, బస్తీల్లో ఎక్కడైనా అలజడులు, సంఘటనలు జారితే ముందుగా ప్రజలను ఇళ్ల నుండి దూరంగా తరలించాలని, కంగారు పడకుండా సమాచారాన్ని పోలీసులకు లేదా డయల్ 100 కు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాయుసేన అధికారులు, బాలానగర్ ఎసిపి హనుమంత రావు, బాలానగర్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ట్రాఫిక్ సిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎ మామొరబుల్ సెలెబ్రేషన్




హైదరాబాద్, మేజర్ న్యూస్: మాతృాఎదినోత్సవాన్ని పురస్కరించుకుని కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 'ఎ మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ వేడుకలో తల్లుల గొప్పతనాన్ని సెలబ్రేట్ చేశారు. మాతృాఎమూర్తులు, పిల్లలు, కేర్ గివర్లు, సిబ్బంది అందరూ కలిసి ఆనందంగా ఈ వేడుకలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలికో లిమిటెడ్ వైస్-చైర్పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వనిత దాట్ల హాజరై, మాతృాఎమూర్తుల శ్రమ, మమకారం, శక్తి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ సీఓఓ నిలేష్ గుప్తా★, సీనియర్ ఓబ్స్టెట్రిషియన్ అండ్ గైనకాలజిస్ట్ ★డాక్టర్ ఎస్.వి. లక్ష్మి, సీనియర్ పల్మనాలజిస్ట్ ★డాక్టర్ శైలజ కంభంపాటి★ తల్లుల ఆరోగ్యం మరియు కుటుంబాలలో వారి పాత్ర గురించి ముఖ్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల కోసం ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. దీపప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో నిలేష్ గుప్తా ప్రారంభ ప్రసంగం ఇచ్చారు. పలువురు గౌరవ అతిథులు తల్లుల గురించి భావోద్వేగంతో మాట్లాడారు.
ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ మదర్స్ హెల్త్★ అనే ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్ ను విడుదల చేసింది. ఇది అన్ని వయస్సుల తల్లుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రూపొందించబడింది. ముందస్తు హెల్త్ చెకప్, సమగ్ర వైద్య సేవలతో ఇది తల్లుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉంది. ఈ సందర్భంగా వనిత దాట్ల మాట్లాడుతూ, తల్లి అవడం అంటే పూర్తిగా సమయాన్ని కేటాయించే పని, జీవితాంతం ఉండే బాధ్యత. తల్లులు కుటుంబం మరియు సమాజానికి చేసే గొప్ప సేవను గుర్తించి, కేర్ హాస్పిటల్స్ లాంటి సంస్థలు ఇలా జరుపుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉంది. అని అన్నారు.
నిలేష్ గుప్తా మాట్లాడుతూ, కేర్ హాస్పిటల్స్ లో మేము కేవలం వైద్యం ఇవ్వడమే కాదు, జీవితం, ఆరోగ్యం, సంబంధాలను కూడా గౌరవిస్తాం. తల్లుల కోసం నిర్వహించిన వేడుక, వారి పట్ల మన ప్రేమను చూపించేందుకు చిన్న ప్రయత్నం అని చెప్పారు. అతిథులను సన్మానించి, ఆటల్లో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు. చివరగా తీపి తినుబండారాలతో కార్యక్రమం ముగిసింది. ఈ వేడుక ద్వారా కేర్ హాస్పిటల్స్ సమగ్ర ఆరోగ్య సంరక్షణకే కాదు, తల్లుల పట్ల గౌరవాన్ని కూడా చాటిచెప్పింది.

# అంబేద్కర్ వర్శిటీ నాన్-టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



హైదరాబాద్, మేజర్ న్యూస్ :డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, నాన్-టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రెండు సంవత్సరాల (2025-27)కాలానికి కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు విశ్వవిద్యాలయ ప్రజా సంబంధాల అధికారి డా.పి. వేణు గోపాల్ రెడ్డి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు.
నూతన కార్యవర్గం : అధ్యక్షులు - కె. ప్రేమ్ కుమార్; ఉపాధ్యక్షుడు - ఎండి మియాజాని; ప్రధాన కార్యదర్శి - పి. విశ్వనాథ్; జాయింట్ సెక్రటరీ- వై. అశోక్; కోశాధికారి- బి. పాండు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను రిటర్నింగ్ ఆఫీసర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.యల్. విజయ కృాఎష్ణా రెడ్డి లకు పరిచయం చేశారు.
అంబేద్కర్ వర్సిటీ టెక్నికల్ ఆఫీసర్స్ స్టాఫ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం
డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, టెక్నికల్ ఆఫీసర్స్ స్టాఫ్ అసోసియేషన్ తన అసోసియేషన్కు రెండు సంవత్సరాల (2025-27) కాలానికి కొత్త ఆఫీస్ బేరర్లను బుధవారం ఎన్నుకుంది. విశ్వవిద్యాలయ విద్యార్థి సేవల విభాగ డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు.
నూతన కార్యవర్గం : అధ్యక్షులు - బి.ఎస్.ఆర్. భరత్ రెడ్డి; ఉపాధ్యక్షులు - డి. వసంతరావు; ప్రధాన కార్యదర్శి - డా. యాకేశ్ దైదా; సంయుక్త కార్యదర్శి - ఇ. శ్రీహరి; కోశాధికారి - బి. ధర్మ కళ్యాణ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. యల్. విజయ కృాఎష్ణా రెడ్డి లకు పరిచయం చేశారు.

# ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 7) : ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్రెడ్డి అన్నారు. చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి కుమారుడు, బీజేపీ యువనాయులు డా.మల్గారి వైభవ్రెడ్డి రూ. 5లక్షల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హిందుధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి గ్రామంలో ఆలయాలు నిర్మించుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికచింతన అలవార్చుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన డా.మల్గారి వైభవ్రెడ్డి కుటుంబానికి మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మల్లన్నస్వామిని వేడుకున్నారు. అనంతరం విరాళం అందజేసిన దాతను శాలువాతో సన్మానించారు.

# హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డిగ్రీ కాలేజ్ లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాలేజీలో ఫస్ట్ ఇయర్ మొత్తం అన్ని కోర్సుల్లో కలిసి 840 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కోర్సులవారీగా బిఎ ఇంగ్లీష్ మీడియం 120సీట్లు, బి ఏ తెలుగు మీడియం 120 సీట్లు , బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ 240 సీట్లు, బీ బీ ఏ కోర్సులో 60 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ 180 సీట్లు, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ 120 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కళాశాలలో సువిశాల ప్రాంగణంలో విశాలమైన తరగతి గదులలో, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ టీచింగ్ సదుపాయాలు, అత్యంత అనుభవజ్ఞులైన
అధ్యాపకులు, జాతీయ స్థాయిలో న్యాక్, ఐ ఎస్ ఓ గుర్తింపుతో అత్యున్నత విద్యా ప్రమాణాలలో రంగారెడ్డి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అత్యుత్తమ గ్రంధాలయం, జాతీయ, అంతర్జాతీయ క్రీడల కోసం శిక్ష, ఎన్ సి సి (నవీ) క్యాడెట్లు ప్రతి సంవత్సరం రాష్ట్రపతి పరేడ్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. నిరుపేద విదార్థులకు వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆర్థిక ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ కు అతి సమీపంలోనే విద్యార్థులకు, ప్రభుత్వ వసతిగృాఎహం వేర్వేరుగా హాస్టల్ సాకర్ణ్యం కలదని తెలిపారు. దోస్త్ వెబ్సైట్ ://... ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, కళాశాల కోడ్ 2037, దోస్త్ వెబ్సైట్లో దరఖాస్తు చేసేటప్పుడు, వెబ్ ఆప్షన్ ఇచ్చేటప్పుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ మాకళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ పొందగలరని తెలిపారు. దోస్త్ ఫస్ట్ ఫేస్ 3 మే నుండి 21 మే 2025 లోగా దోస్త్ ద్వారా అడ్మిషన్ కోసం రిజిస్ట్రేషన్ మరియు వెబ్ ఆప్షన్ ఇచ్చి సీటు పొందగలరని, అడ్మిషన్లకు సంబంధించిన ఇతర వివరాలకు దోస్త్ కో ఆర్డినేటర్ బి. నరసింహ నెంబర్ 9948985954 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

# మీ సేవలు మరువలేనివి

## ఏడిఏ రాజారత్నంకు ఘన సన్మానం

షాద్నగర్, మేజర్న్యూస్ (మే 07): విధి నిర్వాహణలో మీరు అందించిన సహాకారం, ప్రజలకు మీరు చేసిన సేవలు మరువలేనివని షాద్నగర్ వ్యవసాయ శాఖ ఏడిఏ రాజారత్నంను కేశంపేట మండల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు కొనియాడారు. బుదవారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి ఆద్వర్యంలో పదోన్నతి పొంది బదిలీపై వెలుతున్న ఏడిఏ రాజారత్నంను ఘనంగా సన్మానించారు. 2009 నుండి నేటి వరకు షాద్నగర్ ప్రజలకు, రైతులకు వ్యవసాయ శాఖ అధికారిగా రాజారత్నం చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసే క్రమంలో ఖచ్చితమైన ఫలితాలను రాబట్టడంలో ఎంతో ఓపికగా కింది స్థాయి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు సాగారని అన్నారు. పలుమార్లు స్థానిక సంస్థల గడువు ముగియడంతో ప్రత్యేకాధికారిగా ఉన్న సమయంలో అందరినీ కలుపుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో తమదైన ముద్ర వేశారన్నారు. తాము చదువుకున్న చదువుకి సమాజానికి తమ వంతుగా సేవ చేయాలనే దృక్పదంతో ఏడిఏ రాజారత్నం షాద్నగర్ నియోజకవర్గంలోని ప్రజానికానికి నిస్వార్ధంగా పనిచేశారన్నారు. షాద్నగర్ నుండి పదోన్నతి పొంది నారాయణపేట జిల్లా ( ఆత్మ) డిప్యూటి డైరెక్టర్ గా బదిలీపై వెలుతున్న ఆయనకు మండల అధికారులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఏ రాజారత్నం మాట్లాడుతూ ఉద్యోగస్థులుగా సమాజసేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. చేసే పనిపై ఆసక్తి, శ్రద్ధ ఉంటే అనుకున్న లక్ష్యాలను సాదించిన వారవుతారని, ఎక్కడ ఉద్యోగం చేసినా వారు అక్కడ చేసిన పనులే చరిత్రలో మిగిలిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కిష్టయ్య, తహశీల్దార్ ఆజంఅలీ, మండల వైద్యాదికారి నిఖిత, ఏపివో అజీజ్, పంచాయితీ కార్యదర్శులు, ఏఈవోలు, పిఏసిఎస్ జగదీశ్వర్, మాజీ సర్పంచ్లు వెంకట్రెడ్డి, జగదీశ్వర్, మాజీ ఎంపిటిసి సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయాలి

- రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం సరికాదు
- బీఆర్ఎస్ ఆరుట్ల గ్రామశాఖ అద్యక్షుడు పున్నం రాము

మంచాల, మేజర్ న్యూస్ (మే 07) : రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎలాంటి షరతులు విధించకుండా వెంటనే రుణాలు మంజూరు చేయాలని బీఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడు పున్నం రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.